## 20

# దేవుని పరిశుద్ధత

## 1 పేతురు 1:15, 16; ప్రకటన 15:3, 4

*"... పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు; సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది" (యెషయా 6:3).*

1 పేతురు 1:15, 16 ఇలా చెప్పుచున్నది, "నేను పరిశుద్ధుడనైయున్నాను, గనుక మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి; 'నేను పరిశుద్ధుడనైయున్నాను, గనుక మీరును పరిశుద్ధులైయుండుడి.' " సిలువను గూర్చి చదువుటయందు, దేవుని అపారమైన పరిశుద్ధతను ఎదుర్కొందుము!

*దేవుడు పరిశుద్ధుడు!* దేవుడెంతటి పరిశుద్ధుడో అంత పరిశుద్ధులుగా ఉండాలని మనం అడుగబడలేదు; ఇది ఎవరు భరించలేని ఒక భారమైయుంది (అపొస్తలుల కార్యములు 15:10). దేవుడు మూడు సార్లు పరిశుద్ధుడు. ఆయన "పరశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" (యెషయా 6:3). ఆయన కేవలము "ప్రేమ, ప్రేమ, ప్రేమ" లేదా "న్యాయం, న్యాయం, న్యాయం" కాదు. దేవుడు దేవుడే, మరియు ఆయన పరిశుద్ధుడు అని దాని అర్థం! ఉగ్రతను ఒప్పుకొనుటకు లేదా అనుమతించుటకు మనము పరిశుద్ధతను గౌరవించాలి. ఉగ్రతను గూర్చి మనము అర్థము చేసుకోనంతవరకు కృపను అభినందించలేము లేదా ఒప్పకొనలేము. "ప్రేమగల దేవుడు ఒక పాపిని ఎలా నరకములోనికి పంపగలడు?" అనునది ప్రశ్న కాదు. కాని "పరిశుద్ధుడైన దేవుడు ఒక పాపిని నరకమునకు ఎందుకు పంపలేడు?"

నిజముగా దేవున్ని ఉన్నట్టుగానే మనం చూడము అనునది మన మొదటి సమస్య. మనము దేవునిని మనవలె ఉండుటకు క్రిందకు తీసుకురావలసినవసరత లేదు. దేవునివలే ఉండుటకు మనము ఎత్తబడవలెను. దేవునిని గూర్చి మిశ్రమ భావన, ఆలోచనల ఫలితముగా దేవుని గూర్చి అవివేకమైన మాటలు వచ్చును. నేడు, దేవుడు, "లోపల" ఉన్నాడు; కాని ఆ "లోపల" ఉన్న దేవుడు ఒక పరిశుద్ధమైన దేవుడు కాదు! నేడు ప్రజలు దేవునిని అనుభూతి *చెందుటకు* వెదకుచున్నారు అదే సమయంలో దేవుని గూర్చి తెలుసుకొనుటకు మరియు దేవునికి లోబడుటకు తిరస్కరిస్తూ ఉన్నారు (యోహాను 17:3).

దేవుడు, ఒక విధముగా, లక్షణాలను కలిగి యుండలేదు, చిన్న చిన్న ఆహారపు ముక్కలువలే ఆయనను కోయలేము. ఆయన *"పరిశుద్ధుడు!"* విగ్రహములు పరిశద్ధములు కావు మరియు పరిశుద్ధములు కానేరవు! దేవుని పేరు *"పరిశుద్ధుడు"* (యెషయా 57:15). దేవుని యొక్క "ఇతరమైన స్వభావమును" కూడా గుర్తించవలసిన

అవసరమున్నది! ఆయన ఒక ప్రమాణమునకు సరిపోయినవాడు కాదు – ఆయనే అంతిమ ప్రమాణం. ఆయన ఒక సంపూర్ణుడు, అనంతమైనవాడు, అవగాహన చేసుకోలేనంతటి పూర్ణమైన పవిత్రత గలవాడు, ఆయన ఏమై ఉన్నారో అది కాక ఇంకెవరిలాగానో ఉండలేడు. దేవుని ఆత్మయే సత్యము యొక్క ఆత్మ.

మనము గౌరవముతో కూడిన భయములో, దేవుని అద్భుతములో జీవించాలి! ఆయన వ్యక్తిత్వం ఏకాంకం. ఆయన కలిసి పనిచేయుచున్న భాగములు కాదు, కాని ఆయన కేవలం *ఒక్కడే!* తన యొక్క ఉపయోగములకొరకు సిలువ యొద్ద దేవుడు ఉండలేదు. ఒక లక్షణము మరొక దానితో విభేదించుటలేదు. ఆయన "నడుస్తున్న ఒక అంతర్యుద్ధం" కాదు.

దేవుడు ప్రేమైయున్నాడు (1 యోహాను 4:8, 16). కాని ప్రేమే దేవుడు కాదు. దేవుడు ప్రేమను నిర్వచించును; ప్రేమ దేవునిని నిర్వచించలేదు. పరిశుద్ధతకు దూరముగా ప్రేమ అర్థరహితమైనది. పరిశుద్ధత ఏమి కోరుకొనునో, దానిని ప్రేమ సమకూర్చును. దేవుడు ప్రేమకు మాత్రమే సమానముగా ఉన్నట్లైతే అప్పుడు దేవుని యొక్క వ్యక్తిత్వము కేవలము ప్రేమ లక్షణమైయుంది. ఈ ఒక్కటి (ప్రేమ) తప్ప, ఇతరమైన లక్షణములన్ని తొలగించబడినట్లైతే అప్పుడు ఈ లక్షణమే దేవుని కొరకు ప్రత్యామ్నయంగా ఉండును. ప్రేమ దేవుని లక్షణాలలో కొంత అయ్యింది, కాని అదే దేవుడు కాదు.

దేవుని అద్వితీయ లక్షణమైన ప్రేమ ఆయనను, ఆయన సృష్టించుకొన్నవారిని, దేవతలనబడినవారిని వేరుపరచును. దేవుడు తన ప్రేమను తనయొద్ద ఉంచుకొనుటకు మరియు ఆయన ప్రేమను ఇచ్చుటకు రెండింటిని ఇది అనుమతించుచున్నది. బైబిలునందు "పరిశుద్ధుడు" అను పదము ఆరు వందల మార్లు ఉండుటలో ఆశ్చర్యము లేదు. ఆ అత్యున్నతమైన అధికారి మాత్రమే లోబడుటను ఒత్తిడి చేయగలడు. గడిచి పోయిన నిత్యత్వమంతటిలో, దేవుని వెక్తిత్వంలోనికి ఏమియు ప్రవేశించలేదు, మరియు ఏమియు తొలగించబడలేదు.

*మనము పరిశుద్ధలుగా ఉండవలెను!* పరిశుద్ధత అనునది జీవించుచున్న ప్రతి మనుష్యుని యొక్క పని. కష్ట సమయములలో పరిశుద్ధత ఎందుకు పడిపోయింది? విషాదవంతముగా, మానవ జాతి దానిని అనాదగా చేసింది. వ్యక్తిగతమైన పరిశుద్ధత విడిచిపెట్టబడింది. యేసును గూర్చిన చాలినంత పరిశుద్ధాత్మను కూడ మనం సమర్థించడం లేదు. "యేసు యొక్క పరిశుద్ధత"ను గూర్చి చివరి సారిగా నీవు ఎప్పుడు విన్నావు? పరిశుద్ధ క్రీస్తునొద్దకు మార్గము కాదు; క్రీస్తు పరిశుద్ధతకు మార్గమైయున్నాడు. క్రైస్తవుడు ప్రపంచములో జీవించడమువలన నాశనమగుటలేదు, కాని ప్రపంచము తనలో జీవించుటకు అనుమతించడంవలన నాశనమగుచున్నాడు. పరిశుద్ధతను దేవుడు నాకు ఇచ్చుట మాత్రమే కాదు, కాని నేను నా జీవితమందు ప్రదర్శించునది కూడా అదే, దానిని దేవుడు నాకు అనుగ్రహించాడు. పరిశుద్ధత ఒక స్థితి, సాధనం, మరియు ఒక ప్రణాళిక.

పరిశుద్ధతను చౌకైన, అబద్ధ ఆత్మీయతకు వినిమయం చేయరాదు. ఆత్మీయతను

నకలిగా డంబాలు కొట్టుటకు ఉపయోగించుకొనవచ్చు; కాని, పరిశుద్ధత అలాగు ఉండనేరదు. వినయతను గురించి ఒక వ్యక్తి గర్వపడగలడా? గొప్ప నీతి లక్షణాలు ఉన్నవారు సహజంగా వాటిని ఎరుగకయే కలిగియున్నారని పరిహాసముగా చెప్పవచ్చు. అణకువగల వారు తమ వినయతను తిరస్కరించలేరు. విధేయులైన ప్రజలు వారి గౌరవ మర్యాదలను తిరస్కరింతురు.

పరిశుద్ధత లేకుండా, మనము దేవునిని చూడలేము (హెబ్రీయులకు 12:14). మన హృదయములు పరిశుద్ధత విషయమై అనింద్యమైనవిగా ఉండవలయును (1 థెస్సలొనీకయులకు 3:12, 13). మనము దేవునియందు భయముతో పరిశుద్ధతను పరిపూర్ణము చేసుకొనవలెను (2 కొరింథీయులకు 7:1) మరియు పరిశుద్ధతలో పాలుపొందువారముగా ఉండవలెను (హెబ్రీయులకు 12:10).

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*